# భారతీయ జనతా పార్టీ


(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక రోడ్, న్యూ ఢిల్లీ 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787


జనవరి 29, 2013

## బీజేపి జాతీయ సంవాద్దాత, ఎం.పి., శ్రీ ప్రకాష్ జవదేకర్ గారి పత్రికా ప్రకటన

### *డీసల్ ధర నిర్ణయంలో ద్వంద్వ ప్రమాణాలు*

*కాంగ్రెస్ నాయకత్వం లోని యు.పి.ఏ. ప్రభుత్వం అమలు చేస్తున్న డీసల్ ధరలో ద్వంద్వ ప్రమాణాలు చాలామంది సామాన్యులపై ఎనలేని భారాన్ని మోపుతున్నది. అందువలన ఆ ప్రక్రియను బీజేపి ఖండిస్తూ ఉన్నది. ఇది దొడ్డిదారిగుండా ధరను పెంచే యత్నం మాత్రమే.* ప్రభుత్వం డీసల్ ధరను నియంత్రణ నుండి తొలగించే ప్రక్రియలో వినియోగదారులను రెండు రకాలుగా విభజించింది, అవి భారీ వినియోగదారులు, చమురు కపెనీల బొంకుల్లో కొనుగోలు చేసే వినియోగదారులు. దాని ప్రకారం, బొంకులో కొనుగోలు చేసే వినియోగదారులు లీటరుకు రూ. 50 నుండి రూ. 54 వరకు చెల్లించ వలసి ఉండగా, భారీ వినియోగదారులు లీటరుకు రూ. 62 నుండి రూ. 65 వరకు కట్టవలసి వస్తుంది.

ఈ నిర్ణయం వలన రాష్ట్ర రవాణా సంస్థలు అన్నీ కలిసి రూ. 3,000 కోట్ల అదనపు భారాన్ని భరించాల్సి ఉంటుంది. అదేవిధంగా, రైలు రవాణా సంస్థ కూడా సంవత్సరానికి రూ. 3,000 కోట్ల అదనపు భారానికి లోనవుతుంది. ప్రైవేటు పరిశ్రమలు, ఇతర వ్యాపార సంస్థలు సంవత్సరానికి రూ. 6,000 కోట్లు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఆ విధంగా ప్రభుత్వం ఒక క్రొత్త రకమైన భారీ వినియోగదారులను సృష్టించడం ద్వారా ఒకే దెబ్బతో రూ. 18,000 కోట్ల భారాన్ని పెంచింది.

*ఈ అన్నీ రంగాలూ ఈ భారాన్ని ఇప్పటికే ప్రతి మాసం డీసల్ ధర పెంపులతో సతమతమవుతున్న సామాన్యుడిపై మోపనున్నాయి. ప్రభుత్వం డీసల్ ధర అనియంత్రణ నిర్ణయం వలన సామాన్యుడిపై మొత్తానికి రూ. 60,000 కోట్ల భారం పెరుగనున్నది.*

ఈ పద్ధతి క్రింద మత్స్యకారులు కూడా భారీ వినియోగదారులుగా చిత్రీకరించడం జరిగింది. ఈ క్రొత్త నిబంధనల క్రింద డీసల్ అమ్మకాలలో వ్యవసాయదారుడు కూడా భారీ వినియోగదారులతో సమానమైన ధర కట్టవలసి ఉంటుంది.

డీసల్ ధరలో ద్వంద్వ ప్రమాణాలను, ప్రతి మాసం డీసల్ ధరలు పెంచే ప్రక్రియను వెంటనే ప్రభుత్వం వెనుతీసుకోవాలి అని బీజేపి డిమాండు చేస్తున్నది.

## తెలంగాణా విషయం

తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే విషయంలో యు.పి.ఏ. ప్రభుత్వం ఊగిసలాటకు పాల్పడటాన్ని బీజేపి ఖండిస్తున్నది. ప్రభుత్వం తాము తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు విషయంలో తుది నిర్ణయాన్ని జనవరి 28, 2013 లోగా తీసుకొంటామని ఇచ్చిన మాటకు కట్టుబడలేదు. గత డిసెంబరు నెలలో అఖిల పక్ష సమావేశం తరువాత కేంద్ర హోం శాఖా మంత్రి సుశీల్ కుమార్ సిండే గారు ఈ మాటను ఇచ్చారు. ఇది మరో సారి తెలంగాణా ప్రజలను మోసం చేయడమే. అది సహించరానిది.

డిసెంబరు 9, 2009 నాడు అప్పుడు హోం శాఖా మంత్రిగా వ్యవహరిస్తున్న పి. చిదంబరం గారు తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రక్రియ మొదలయిందని ప్రకటించారు. కానీ కాంగ్రెస్ రాజకీయాలలో భాగంగా దానిని అదే రోజు ఆపేశారు. చారిత్రాత్మకంగా చూసినాకూడా, కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ప్రజలను 1980 లలో శ్రీ చెనా రెడ్డి పోరాటాన్ని మొదలు పెట్టిన కాలం నుండి మోసం చేస్తూనే ఉన్నది.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని బీజేపి నిరంతరం కోరుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, దానికి కావలసిన బిల్లును పార్లమెంటు బడ్జెట్ సమావేశాల మొదటి వారంలో ప్రవేశ పెట్టాలనీ ఈ రోజు మరోసారి బీజేపి డిమాండు చేస్తున్నది. అటువంటి బిల్లుకు ఎన్.డి.ఎ. షరతులు లేని మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఎప్పుడో చెప్పాము. లేకపోతే, కాంగ్రెస్ పార్టీ దీనికి భారీ రాజకీయ ధరను కట్టాల్సి వస్తుంది.

(ఒ.పి. కోహ్లీ)

కేంద్ర కార్యాలయ అధికారి